క్లుప్తంగా

ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ కళ

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల 21వ వార్డులో శుక్రవారం గణేశ్ మిత్రమండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. మహిళలు పెద్దసంఖ్యలో హాజరై రంగురంగుల ముగ్గులు వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చేతుల మీదుగా విజేతలను బహుమతులు అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల రవి, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



సర్టిఫికెట్లు అందిస్తున్న ఎంపీపీ వెంకటరమణా రెడ్డి

తంగళ్లపల్లి(సిరిసిల్ల): రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చని ఇల్లంతకుంట ఎంపీపీ వుట్కూరి వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని వైశ్యభవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 70 మంది రక్తదానం చేశారన్నారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసాపత్రంతోపాటు సర్టిఫికెట్లను ఎస్సై సుధాకర్‌తో కలిసి అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ 'రమణారెడ్డి యువసేన' ఆధ్వర్యంలో మిత్ర బ్లడ్ సెంటర్ నేతృత్వంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీడీవో మిర్జా, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అవార్డు అందజేత

గంభీరావుపేట(సిరిసిల్ల): దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని పొన్నాల వినీలకు శుక్రవారం విలేజ్ ఇన్నోవేటర్ అవార్డును సర్పంచ్ లక్ష్మీ అందజేశారు. కేరళలో నిర్వహించిన సౌత్ ఇండియా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయస్థానంలో నిలిచింది. ఆగస్టులో ఇంటింటా ఇన్నోవేషన్ అవార్డు అందుకుంది. విద్యార్థినిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

క్రీడలతో స్నేహభావం పెంపు



బహుమతులు అందిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని సర్పంచ్ కొండాపురం బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఇల్లందుల గీతాంజలి అన్నారు. మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లో శుక్రవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో రాణించిన విన్నర్, రన్నర్ టీంలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని పోటీల్లో రాణించాలన్నారు. మాజీ సర్పంచ్ రామ భీమేశ్వర్, మాజీ ఎంపీటీసీ వసంతం, నాయకులు ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, బాపురెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

భీమ్ ప్రతిభా పురస్కారం

ఎల్లారెడ్డిపేట: గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట హైస్కూల్ విద్యార్థులకు భీమ్ యువత ప్రతిభ పురస్కారాలను అందించింది. భీమ్ యువత ప్రతినిధి గడ్డం జితేందర్ మాట్లాడుతూ స్వతంత్ర భారతాన్ని, గణతంత్ర భారతంగా తీర్చిదిద్దేందుకు అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. మౌలిక వసతులు లేని సమయంలోనూ అంబేడ్కర్ వీధిదీపాల కింద కూర్చొని చదువుకొని దేశం గర్వించే స్థాయికి ఎదిగారన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

సామగ్రి వితరణ



సౌండ్ సిస్టమ్ అందిస్తున్న పన్యాల లక్ష్మారెడ్డి

తంగళ్లపల్లి: మండలంలోని రామన్నపల్లె ప్రభుత్వ పాఠశాలకు ఎన్‌ఆర్‌ఐ అమెరికాలోని తానా అధ్యక్షుడు పన్యాల లక్ష్మారెడ్డి శుక్రవారం రూ.లక్ష విలువచేసే సౌండ్ సిస్టం, ల్యాప్‌టాప్, వాటర్ ఫిల్టర్ వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గంప రాజేందర్, సర్పంచ్ ఆత్మకూరి రంగయ్య, ఉపసర్పంచ్ బాపురెడ్డి, యూత్ అధ్యక్షుడు తిరుపతి, ప్యాక్స్ డైరెక్టర్ ప్రమీల, కార్యదర్శి హరిత తదితరులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి అందజేత

కోనరావుపేట: పల్లిమక్తలో నందగిరి లక్ష్మీ జ్ఞాపకార్థం వారి కుమారులు మహేశ్ క్రీడాకారులకు టీషర్టులు, విద్యార్థులకు ప్లేట్లు అందజేశారు. నాయిని ప్రభాకర్‌రెడ్డి, ఆనందం తదితరులు పాల్గొన్నారు. కనగర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడాసామగ్రి, పాఠశాల అభివృద్ధి కోసం రూ.15 వేలు దేవరకొండ శ్రీనివాస్, సుధీర్‌లు, రూ.10 వేలు పాలకేంద్రం నిర్వాహకులు, రూ.5వేలు గంగారెడ్డి, పర్శరాములు, రవి, రూ.5వేలు బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ విష్ణుకుమార్ అందజేశారు.

మురిసిన మువ్వన్నెల జెండా

జిల్లావ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపనలు చేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కుల సంఘాలు, పాఠశాలలల్లో జెండా ఎగురవేశారు. సిరిసిల్ల పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్, గాంధీచౌక్, మున్సిపాలిటీలో సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈవో మారుతిరావు, గాంధీచౌక్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, తెలంగాణ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కార్మికభవనంలో జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సీపీఎం కార్యదర్శి మూషం రమేశ్, బీజేపీ కార్యాలయంలో మున్సిపల్ మాజీచైర్మన్ ఆడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, తదితరులు జెండా ఆవిష్కరించారు. వేములవాడ, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి, కోనరావుపేట, బోయినపల్లి, గంభీరావుపేట, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, చందుర్తి, రుద్రంగి, వీర్నపల్లి మండలాల్లో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల మహనీయుల వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సిరిసిల్లటౌన్/ వేములవాడ/వేములవాడ రూరల్/ వేములవాడ అర్బన్/ఎల్లారెడ్డిపేట/ ముస్తాబాద్/ తంగళ్లపల్లి/ కోనరావుపేట/ బోయినపల్లి/ గంభీరావుపేట/ ఇల్లంతకుంట/ చందుర్తి/ రుద్రంగి/వీర్నపల్లి



సిరిసిల్లటౌన్: డీసీసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు





ముస్తాబాద్‌లో మహనీయుల వేషధారణలో చిన్నారులు



గంభీరావుపేట : సింగిల్‌విండో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న కొండూరి రవీందర్‌రావు



వేములవాడ రూరల్ : మార్కెట్ కమిటీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆది శ్రీనివాస్, నాయకులు



కోనరావుపేట : కొలనూర్ వేడుకల్లో విద్యార్థులు



ఎల్లారెడ్డిపేట : సింగిల్‌విండో కార్యాలయంలో జెండావందనం చేస్తున్న కృష్ణారెడ్డి, నాయకులు



చందుర్తి సింగిల్‌విండో కార్యాలయంలో ..



బోయినపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో..



తిమ్మాపూర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం



వేములవాడ: గణతంత్ర వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు



వీర్నపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ఉమారాణి



జెండాతో చిన్నారి



రుద్రంగి: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో



వేములవాడఅర్బన్: ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



ఎల్లారెడ్డిపేట: వివిధ వేషధారణలో చిన్నారులు



వేములవాడ: కోర్టు సిబ్బందితో వేడుకల్లో పాల్గొన్న జడ్జిలు సట్టు రవీందర్, జ్యోతిర్మయి



కోనరావుపేటలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



ముస్తాబాద్‌లో జాతీయ జెండాతో విద్యార్థుల ప్రదర్శన



వేములవాడఅర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న ఏనుగు తిరుపతిరెడ్డి



ముస్తాబాద్ : జెండా ఎగురవేస్తున్న సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి

నిరుపేదల సంక్షేమమే లక్ష్యం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ప్రముఖ వ్యాపారి బీపేట కుమార్‌యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ..అధికారం కోల్పోయినా ఇంకా బీఆర్‌ఎస్ నాయకులు అహంకారం తగ్గలేదన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు పలకడం ఖాయమన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, నాయకులు లింగంగౌడ్, రాజునాయక్, గిరిధర్ రెడ్డి, చెన్ని బాబు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

పాఠశాలకు దాతల చేయూత

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రొసిటెక్స్ టెక్నాలజీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎనిమిది కంప్యూటర్లు, ఎల్‌ఈడీ టీవీని బహూకరించారు. కంపెనీ వైస్ చైర్మన్ సురేశ్‌బాబు శుక్రవారం పాఠశాలకు అందజేశారు. 1992–93 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు కంప్యూటర్ ల్యాబ్ ఆధునీకరించేందుకు రూ.50వేలు అందించారు. అర్వపల్లి వెంకటేశం అనే దాత గతేడాది పదో తరగతిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు, సిల్వర్ మెడల్స్ బహూకరించారు. దాతలకు గ్రామస్తులు సన్మానించారు. సర్పంచ్ సరళ, ప్రధానోపాధ్యాయుడు వెంకటరామారావు, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.



దాతలను సన్మానిస్తున్న గ్రామస్తులు

'పది' జీపీఏ సాధించాలి

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్ జెడ్పీ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల అల్పాహారానికి నవదుర్గా యూత్, దుర్గామాత యూత్ సభ్యులు రూ.7వేల నగదును శుక్రవారం అందజేశారు. విద్యార్థుల స్టడీ అవర్స్‌లో అల్పాహారాన్ని అందించేందుకు నగదు అందించినట్లు యువకులు తెలిపారు. విద్యార్థులు జీపీఏ సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. యువకులకు ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్లారెడ్డిపేట మండల మున్నూరుకాపు సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మున్నూరుకాపు ప్రతినిధులు సకినాల వెంకటయ్య, మిట్టపల్లి బాలయ్య, బండారి బాల్‌రెడ్డి , మీసం రాజం, మేగి నర్సయ్య, అల్లం రాజం, పాత తులసీ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

వేములవాడఅర్బన్: తాటిచెట్టుపై నుంచి పడి ఓ గీత కార్మికుడికి గాయాలయ్యాయి. వేములవాడ మున్సిపల్ పరిధి కోనాయపల్లికి గడ్డమీది లస్మయ్య కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కే క్రమంలో కిందపడ్డాడు. చికిత్స నిమిత్తం వేములవాడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

మున్నూరుకాపు సంఘ భవనం ప్రారంభం



సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండల మున్నూరుకాపు సంఘం నూతన పై అంతస్తు భవనాన్ని స్థానిక జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు ప్రారంభించారు. మున్నూరుకాపు సంఘానికి చెందిన రూ.20లక్షలతో సంఘం మండలాధ్యక్షుడు నంది కిషన్ పర్యవేక్షణలో నిర్మించారు.

వ్యక్తి అదృశ్యం

వేములవాడ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘన్‌పూర్ మండలం సీతారాంపూర్‌కు చెందిన పెద్ద శ్రీనివాస్(45) ఈనెల 22న కుటుంబసభ్యులతో రాజన్న దర్శనానికి వేములవాడకు వచ్చాడు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం బద్దిపోచమ్మ గుడికి కుటుంబ సభ్యులు వెళ్లగా.. శ్రీనివాస్ తప్పిపోయినట్లు టౌన్ సీఐ వెంకటేశ్ శుక్రవారం తెలిపారు.



శ్రీనివాస్ (ఫైల్)

మండలం అన్నిరంగాల్లో అభివృద్ధి

ముస్తాబాద్: మండలకేంద్రంలోని కేసీఆర్ కాలనీలో కో ఆప్షన్ సభ్యుడు షాదుల్ పాషా మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎంపీపీ శరత్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఐదేళ్లలో మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామన్నారు. కేసీఆర్ కాలనీలో 154 పేద కుటుంబాలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అందించామన్నారు. జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సర్పంచ్ సుమతి, ఎంపీటీసీలు స్వేచ్ఛ, శ్రీనివాస్, షాదుల్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎంపీపీ శరత్‌రావు

తలకిందులుగా జెండావిష్కరణ

- అర్బన్‌బ్యాంకు వేడుకల్లో వర్గపోరు
- జాతీయ జెండాకు అవమానం
- చైర్మన్ స్థానంలో వైస్ చైర్మన్ పతాకావిష్కరణ

సిరిసిల్లటౌన్: వర్గపోరులో మునిగి వారు జాతీయ జెండాకు అవమానపర్చారు. ఫలితంగా జెండాను తలకిందులుగా ఎగురవేశారు. సిరిసిల్ల అర్బన్‌బ్యాంకు చైర్మన్ గాజుల నారాయణ అధ్యక్షతన శుక్రవారం జెండావిష్కరణ కోసం సీఈవో ఏర్పాట్లు చేశారు. నారాయణ జెండా ఎగురవేసే క్రమంలో కొందరు అడ్డుకున్నారు. నువ్వు చైర్మన్ పదవికి అనర్హుడి అంటూ వాగ్వాదానికి దిగారు. ఈక్రమంలో ఇరువురి మధ్య తోపులాట జరిగింది. బ్యాంకు అధికారులు, డైరెక్టర్లు, పట్టణ ప్రముఖులు చూస్తుండగానే సంఘటన జరగడం విశేషం. చైర్మన్ నారాయణను జెండా ఎగురవేయకుండా రాగుల రాములు అడ్డుకోగా వైస్‌చైర్మన్ గడ్డం విఠల్ జెండాను తలకిందులుగా ఎగురవేశారు. అర్బన్‌బ్యాంకు గణతంత్ర వేడుకల్లో జరిగిన ఈ ఘటనపై ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.



తలకిందులుగా జెండా

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

వేములవాడఅర్బన్: వాహనదారులు హెల్మెట్ ధరించాలని వేములవాడ టౌన్ ట్రాఫిక్ ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ బస్టాండ్ వద్ద స్పెషల్ డ్రైవ్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్రవాహదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించిన వారికి పండ్లు, హెల్మెట్ ధరించని వారికి పూలు అందించి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరారు.



వాహనదారుడికి పండ్లు అందిస్తున్న ట్రాఫిక్ ఎస్సై

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా :
9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899